www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -331 ఆదివారం 8 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## గద్దర్ సినీ అవార్డుల ప్రకటన



- చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు
- కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు
- సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు
- ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి
- ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా
- ఉత్తమ తృతీయ చిత్రరా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో
- ఉత్తమ నటుడిగా నాగచైతన్య..
- ఉత్తమ నటిగా రష్మిక మందన్నా
- ఉత్తమ దర్శకుడిగా సాయిలు
- ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్
- ఉగాది రోజు అవార్డుల బహుకరణ

2లో.




# మహిళల రక్షణ సమాజం బాధ్యత

### వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం

### ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు

### మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి

### స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి7ప్రజావినికిడి**

మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు.

మిగతా 2లో.



# వంటగ్యాస్ బాదుడు


### షాకిచ్చిన మోడీ సర్కార్

### గృహ వినియోగ సిలిండర్‌పై రూ.60

### వాణిజ్య సిలిండర్‌పై రూ.115 పెంపు

**న్యూఢిల్లీ :మార్చి7ప్రజావినికిడి**

మోడీ ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను భారీగా పెంచింది. ప్రజలపై భారీ భారం మోపింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.60, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్‌పై రూ.115 మేర ధరలు పెంచింది. దీంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వంటగ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. పెరిగిన ధరలు శనివారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఈ ధరల పెరుగుదల భారం సాధారణ ప్రజలతో పాటు చిన్న వ్యాపారులు, హౌటళ్లు, రెస్టారెంట్లపై పడనున్నది.



మిగతా 2లో.

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

### ఇది సిగ్గుచేటైన విషయంగా పరిగణిస్తున్నాం

### ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం



**న్యూఢిల్లీ,మార్చి 07 :** -: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమబెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో స్పందించారు.

మిగతా 2లో.

# రైతుబంధు ఎప్పుడిస్తారు

### మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా

### కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు

**కరీంనగర్ మార్చి 7 ప్రజావినికిడి**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు

మిగతా 2లో.



# త్వరలో రివర్స్ మైగ్రేషన్

### ప్రపంచ దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర

### ఎక్కడికి వెళ్లినా భారతీయ నిపుణులు కనిపిస్తారు

### గ్రీన్ ఎనర్జీలో స్వయం సమృద్ధితో పాటు, ఎగుమతికి అవకాశం

### ఢిల్లీ సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

న్యూఢిల్లీ,**మార్చి7ప్రజావినికిడి**

నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' ప్రారంభమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు.గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమీలో దేశం సాధించబోతున్న

మిగతా 2లో.




# గల్ఫ్‌కు సారీ

### ఇక మీపై దాడులు చేయబోం క్షమించండి

### ఎనిమిదో రోజుకు చేరుకున్న యుద్ధం

### ఇప్పటి వరకు చేసిన దాడికి 'సారీ' అన్న పెజెష్కియాన్

### గల్ఫ్ దేశాలపై ఇక దాడులు చేయబోమన్న అధ్యక్షుడు

**న్యూఢిల్లీమార్చి7ప్రజావినికిడి**

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కొనసాగుతున్న సమయంలో, గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆస్తులపై బాంబు దాడులు చేస్తోంది. తమ దేశంపై దాడులు చేస్తే ప్రతిదాడి చేస్తామని గల్ఫ్ దేశాలు కూడా ఇరాన్‌ను హెచ్చరించాయి. ఇలాంటి తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది.

మిగతా 2లో.



# ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ..


### కడియం, దానంల కేసుల్లో తీర్పు రిజర్వ్

### సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ ముగించిన స్పీకర్


### 8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

### కడియం, దానంల భవితవ్యంపై ఉత్కంఠ

**మార్చి7ప్రజావినికిడి**



తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం క్లైమాక్స్ కు చేరుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పక్షాన చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈరోజు తుది విచారణ ముగించారు. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగుస్తుండటంతో స్పీకర్ తీసుకున్న నిర్ణయం కీలకంగా మారింది. ఇందులో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చీట్ ఇచ్చిన స్పీకర్, వారిపై ఉన్న పిటిషన్లను కొట్టివేశారు. అయితే, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసుల్లో మాత్రం తీర్పును రిజర్వ్ చేశారు. వీరిద్దరి భవితవ్యంపై స్పీకర్ ఏ క్షణమైనా తుది తీర్పు వెలువరించే అవకాశం ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.



# శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

### లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత

### 130 మంది మావోయిస్టులు లొంగుబాటు

### గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి7ప్రజావినికిడి**

శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం

మిగతా 2లో.

# వంటగ్యాస్ బాదుడు

**మొదటిపేజీ తరువాయి**

పెరిగిన ధరల ప్రకారం.. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీ డొమెస్టిక్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.853 నుంచి రూ.913కు ఎగబాకనుంది. ముంబయిలో రూ.852.50 నుంచి రూ.912.50కు, కోల్‌కతాలో రూ.879 నుంచి రూ.930కి, చెన్నైలో రూ.868.50 నుంచి రూ.928.50కు ధరలు పెరగనున్నాయి. ఇక హైదరాబాద్‌లోనూ ఈ సిలిండర్‌పై రూ.60 పెరిగింది. ధర రూ.905 నుంచి 965కు ఎగబాకింది.

ఇక 19కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.1768.50 నుంచి రూ.1883కు పెరగనున్నది. ఇది ముంబయిలో 1720.50 నుంచి రూ.1835కు, కోల్‌కతాలో రూ.1875.50 నుంచి రూ.1990కి, చెన్నైలో రూ.1929 నుంచి 2043.50కు చేరనున్నది. ఇక హైదరాబాద్‌లో వాణిజ్య సిలిండర్ ధర రూ.2105.50కు చేరింది.

కాగా దేశంలో ఇంధన కొరత లేదనీ, సరఫరాలో అంతరాయాల గురించి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర పెట్రోలియం సహజవాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి గతంలో వెల్లడించారు. చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కూడా కేంద్రం అంటోంది. అయితే తాజా ధరల పెంపుతో కేంద్రం మాటలు నిజం కావని తేలిపోయిందని విశ్లేషకులు అంటున్నారు.

# శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ఒరాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు.

# రాష్ట్రపతినే అవమానిస్తారా ?

**మొదటిపేజీ తరువాయి**

ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు. 'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో ఆపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతికి ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, సీనియర్ అధికారులు కానీ స్వాగతం పలకాల్సి ఉంది. అయితే అధికారికంగా స్వాగతించడానికి ప్రభుత్వం తరపున ఎవరూ రాలేదు. ముందుగా అనుకున్న సదస్సు వేదికకు భద్రతా కారణాలతో ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వలేదు. ఈ పరిణామాలపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. దీనికి కారణం ఏమిటో వారికే తెలియాలని, అయితే తనపై మమత ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషంలేదని, ఆమె తనకు సోదరితో సమానమని అన్నారు. తాను కూడా బెంగాల్ కూతుర్నేనని గుర్తుచేశారు.

# రైతుబంధు ఎప్పుడిస్తారు

ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# గద్దర్ సినీ అవార్డుల ప్రకటన

**చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు**
**కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు**
**సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు**
**ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి**
**ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా**
**ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో**
**ఉత్తమ నటుడిగా నాగచైతన్య..**
**ఉత్తమ నటిగా రష్మిక మందన్నా**
**ఉత్తమ దర్శకుడిగా సాయిలు**
**ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్**
**ఉగాది రోజు అవార్డుల బహుకరణ**



హైదరాబాద్,, **మార్చి7ప్రజావినికిడి**

గద్దర్ సినీ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2025లో విడుదలైన చిత్రాలకు గద్దర్ అవార్డులను శనివారం ప్రకటించారు. అగ్ర నటుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. ఇక, ప్రముఖ నటుడు కమల్ హాసన్‌ను పైడి జయరాజ్ అవార్డు, గేయ రచయిత సుద్దాల అశోక్ తేజను సినారె అవార్డు వరించింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్‌ఫిల్మ్‌లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది. ఈ ప్రకటన సినీ వర్గాల్లో, అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గతేడాది ప్రారంభమైన ఈ పురస్కారాల పరంపర, ఈసారి మరిన్ని ప్రతిష్ఠాత్మక విభాగాలతో ముందుకు వచ్చింది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవికి 'ఎన్టీఆర్ నేషనల్' అవార్డు ప్రకటించడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డుల స్థానంలో సినీ కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాదాపు దశాబ్ద కాలంపాటు నిలిచిపోయిన ప్రభుత్వ పురస్కారాల సంప్రదాయం రేవంత్‌రెడ్డి సర్కార్‌లో మళ్లీ ప్రారంభం కావడంతో కళాకారులకు ఎంతగానో ప్రోత్సాహంగా ఉందని సినీ ప్రముఖులు చెబుతున్నారు. ఈసారి ఉగాది రోజున సినీతారల సందడితో ఈ వేడుకను అత్యంత వైభవంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహించనుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' రెండో విడత విజేతలను జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది అవార్డుల్లో దిగ్గజ నటీనటులు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేశారు. ఈ ఏడాది వివిధ విభాగాల్లో ఎంపికైన ప్రముఖుల జాబితాను ప్రకటించింది. స్పెషల్ అవార్డుల విభాగంలో ఎన్టీఆర్ జాతీయ అవార్డు – చిరంజీవిని వరించింది. రఘుపతి వెంకయ్య అవార్డు – రమేశ్ ప్రసాద్, పైడి జయరాజ్ అవార్డు – కమల్ హాసన్,నాగిరెడ్డి చక్రపాణి అవార్డు – అశ్వనీదత్,ఏఎన్ఆర్ అవార్డు – జయసుధ, టీఎల్.కాంతారావు అవార్డు – ఆర్.నారాయణ మూర్తి,సి.నారాయణ రెడ్డి అవార్డు – సుద్దాల అశోక్ తేజ,బీఎన్ రెడ్డి అవార్డు – సింగీతం శ్రీనివాసరావులను వరించాయి. ఇక ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా, ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షోలను ఎంపిక చేశారు. ఉత్తమ నటుడు – నాగచైతన్య (తండేల్),ఉత్తమ నటి – రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్),ఉత్తమ దర్శకుడు – సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి),బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అన్ నేషనల్ ఇంటిగ్రేషన్ – తండేల్,ఉత్తమ సందేశాత్మక చిత్రం – కోర్ట్,ఉత్తమ ప్రజాదరణ చిత్రం – సంక్రాంతికి వస్తున్నాం,ఉత్తమ నూతన దర్శకుడు – సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్),ఉత్తమ బాలల చిత్రం–అనగనగా ఉత్తమ సహాయ నటుడు – శివాజీ (దండోరా),ఉత్తమ సహాయ నటి – భూమిక (యుఫోరియా),ఉత్తమ సంగీత దర్శకుడు – మార్క్ రాబిన్ (దండోరా),ఉత్తమ గాయకుడు – అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి),ఉత్తమ గాయని – సాహితీ చాగంటి (కన్నప్ప), ఉత్తమ బాలనటుడు – మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో),ఉత్తమ కథా రచయిత – గుణశేఖర్ (యుఫోరియా),ఉత్తమ స్క్రీన్ ప్లే – అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం),ఉత్తమ గేయ రచయిత – నందకిశోర్ (కుబేర),ఉత్తమ సినిమాటోగ్రాఫర్ – కార్తీక్ ఘట్టమనేని (మిరాయ్),ఉత్తమ ఎడిటర్ – శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్),ఉత్తమ ఆడియోగ్రాఫర్ – ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కింధపురి),ఉత్తమ కొరియోగ్రాఫర్ – సందీప్ (ఛాంపియన్),ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ – తోటతరణి (ఛాంపియన్),ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ – గోవిందరాజు (అఖండ –2),ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ – చంద్రకాంత్ (ఛాంపియన్),ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ – పీటర్ హెయిన్స్ (ఛాంపియన్),స్పెషల్ జ్యూరీ అవార్డుల కింద శ్రీరాజ్ రాచకొండ (23 ఫిల్మ్),చైతు జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి),రోషన్ మేక (ఛాంపియన్),అనంతిక (8 వసంతాలు)కు దక్కాయి. గద్దర్ అవార్డులపై సినీరంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ అవార్డులను మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నారు. స్పెషల్ జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ నేతృత్వంలోని కమిటీ ఈ అవార్డులను ఎంపిక చేసింది.

# త్వరలో రివర్స్ మైగ్రేషన్‌కూడా సాధ్యమే

**మొదటిపేజీ తరువాయి**

ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళు తున్నట్లు చెప్పారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ప్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజన్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఏఐ , క్వాంటం ఏఐ ఆల్గారిథమ్స్ రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి నిదర్శనంగా ఇటీవల శిక్షణ కోసం పిలుపునిస్తే 50 వేల మంది యువత రిజిస్టర్ చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. దేశం ఎదుర్కోబోతున్న 'ఏజింగ్' అంటే వృద్ధాప్య జనాభా సమస్యపై చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాను, ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి 'జనాభా నిర్వహణ' గురించి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఏపీలో ఫెర్టిలిటీ రేటును 1.5 నుండి 2.1కు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. మూడో బిడ్డ పుడితే రూ. 25 వేల ఆర్థిక సాయంతో పాటు, ప్రతి నెలా రూ. 1,000 అందించాలని నిర్ణయించాం అన్నారు. తల్లిదండ్రులకు ప్రోత్సాహకంగా చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై ఆలోచన చేస్తున్నాం. గతంలో భారతదేశంలో ఉన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దేశానికి పెద్ద ఆస్తి అని, ప్రస్తుతం మైక్రో ఫ్యామిలీల వల్ల వస్తున్న మార్పులపై ప్రజల దృక్పథం మారాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు.



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని



సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపులను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌కు సారీ

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్ ప్రజలను ఉద్దేశించి అధ్యక్షుడు ఒక టీవీ ఛానల్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇక ఎలాంటి దాడులు జరగబోవని పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. అయితే పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు."ఇరాన్ దాడికి గురైన పొరుగు దేశాలకు నా తరఫున, ఇరాన్ ప్రజల తరఫున క్షమాపణలు చెబుతున్నాను. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు జరగవు. ఇరాన్‌పై ఆ దేశాలు దాడి చేయకపోతే తాము కూడా ఎలాంటి క్షిపణులు ప్రయోగించకూడదని తాత్కాలిక నాయకత్వ మండలి నిర్ణయించింది" అని ఇరాన్ స్టేట్ టీవీలో ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.పొరుగు దేశాలపై దాడులు చేయడం తమ ఉద్దేశం కానేకాదని అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రం కాకూడదనే ఉద్దేశంతో గల్ఫ్ దేశాలపై దాడులు చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఇరాన్ లొంగిపోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై కూడా పెజెష్కియాన్ స్పందించారు. టెహ్రాన్ లొంగిపోయే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇరాన్ లేదా ఇరాన్ ప్రజలు లొంగిపోవాలనే వారి కలలను వారు సమాధి చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

# వీడిన కల్తీ పాల మిస్టరీ

**మొదటిపేజీ తరువాయి**

మరణించినట్లు అధికారులు వెల్లడించారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన అడ్డాల గణెళిశ్వరరావు 'వరలక్ష్మి పాల కేంద్రం' పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలను నిల్వ చేసే ఫ్రీజర్ లీక్ అవ్వడంతో, ఆ ప్రదేశంలో ఎం-సీల్ తో అతికించాడు. అయితే, గత నెల 15వ తేదీన పాల కేంద్రంలోని పాలు చేదుగా ఉన్నాయని కొంతమంది ఖాతాదారులు ఫిర్యాదు చేసినప్పటికీ, వ్యాపారి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మరుసటి రోజు కూడా అవే పాలను రాజమండ్రిలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేశాడు. ఫ్రీజర్ నుంచి లీక్ అయిన రసాయనాలు పాలలో కలవడం వల్లే అవి విషతుల్యంగా మారినట్టు దర్యాప్తులో తేలింది. పోలీసులు అక్కడ ఉన్న ఫ్రిజర్‌తో పాటు ఇతర పదార్ధాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపగా ఈ షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. గత నెల 16న ఈ కల్తీ పాలు సేవించి అస్వస్థతకు గురైన 20 మందిలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. మిగిలిన 10 మంది ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దారుణానికి బాధ్యుడైన అడ్డాల గణెళిశ్వరరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆయనపై 9 కేసులు నమోదయ్యాయి. డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 8 మార్చి 2026

# సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో సృజనాత్మకత



**ప్రజావినికిడి, (అంబర్ పేట్):**
సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో సృజనా త్మకత పెంపొందుతుందని అంబర్ పేట డ్రీమ్స్ కిడ్స్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సి పాల్ ఎన్.వేణుగోపాల్ అన్నారు.అంబర్ పేటలోని డ్రీమ్స్ కిడ్స్ అప్పర్ ప్రైమరీ స్కూ ల్ లో నిర్వహించిన జాతీయ సైన్స్ ఫెయిర్ అట్టహాసంగా జరిగింది.ఈ కార్య క్రమంలో పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్స్ ను సొంతంగా తయారు చేసి.. ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్ర మానికి స్కూల్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను సందర్శించి, విద్యార్థు లందరిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,మనం చేసే ప్రతి పని లో సైన్స్ ఇమిడి ఉంది అన్నారు. ప్రపంచంలో సైన్స్ లేనిదే ఏపని చేయలే మని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి చూపడం సంతోషకరమన్నారు.విద్యార్థు లంతా ప్రఖ్యాత భారత భౌతిక శాస్త్ర నిపుణుడు సీవీ రామనను ఆదర్శంగా తీసుకుని నూతన సైన్స్ రంగంలో నూత న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని సూచించారు.సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థులు చంద్రయాన్-3, మేడారం జాతర, అచ్చులతో సంపూర్ణ రామయ ణం,అనిమల్స్ హోం,పార్ట్స్ ఆఫ్ లీఫ్,సెన్స్ ఆర్గాన్స్, చార్మినార్, జూ పార్క్,మక్కా మసీద్,హిందూ టెంపుల్, ఇండియా గేట్, సోలార్ సిస్టం లాంటి ప్రాజెక్ట్ వర్క్..వంటి వాటి పని తీరును వివరి స్తూ..అందరి చేత ప్రశంసలు పొందారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సంతోషి లక్ష్మి, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులు
### - నెమలి అనిత జ్ఞాపకార్థం ఆమె కుమారుల వితరణ



**ప్రజావినికిడి,(మహేశ్వరం): మార్చి7,**
నాదర్ గుల్ గ్రామానికి చెందిన నెమలి అనిత జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్లు బహుమతి ఇచ్చారు కుమారులు నెమలి మధు యాదవ్.
ఈ సందర్భంగా నెమలి మధు మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.పదో తరగతి విద్యార్థులకు మా అమ్మ జ్ఞాపకార్థం పెన్నులు,ప్యాడ్లు ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ నూ అమ్మ పేరు మీద సహాయ, సహకారాలు అందిస్తామని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్ యువకులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలపై ధ్వజమెత్తిన ఆమ్ ఆద్మీ పార్టీ



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధరల పెంపుపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బుర్ర రాము గౌడ్ ధ్వజమెత్తారు. సామాన్య ప్రజలపై మోదీ సర్కార్ మరో మారు గ్యాస్ ధరలను పెంచి గుదిబండలా మోపడం సరికాదన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్‌పై 60,కమర్షియల్ సిలిండర్‌పై 115 పెంపు చేయడం పూర్తిగా ప్రజావ్యతిరేక నిర్ణయమని ధ్వజమెత్తారు. 2014లో 410 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు హైదరాబాద్‌లో దాదాపు 965కు చేరుకుందని గుర్తు చేశారు.గత పన్నెండు సంవత్సరాల్లో సామాన్య ప్రజల ఆదాయం అంతగా పెరగకపోయినా గ్యాస్ ధరలు మాత్రం 130 శాతం పైగా పెరిగాయన్నారు. ఒకప్పుడు సామాన్య ప్రజల ఖాతాల్లోకి నేరుగా వచ్చే గ్యాస్ సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం నిశ్శబ్దంగా ఎత్తి వేసిందని విమర్శించారు. ప్రస్తుతం కేవలం 'ఉజ్వల' యోజన లబ్ధిదారులకు మాత్రమే పరిమిత సబ్సిడీ ఇస్తూ, కోట్లాది మధ్యతరగతి కుటుంబాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు.పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.పాత విధానంలో గ్యాస్ సబ్సిడీని పునరుద్ధరించాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతుగా వ్యాట్ తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలన్నారు. సామాన్య ప్రజల పక్షాన నిలిచే ఆమ్ ఆద్మీ పార్టీ ఈ గ్యాస్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత నిరసనలు చేపడుతుందని బుర్ర రాము గౌడ్ హెచ్చరించారు.ద

## గీత కార్మికులకు రావాల్సిన రూ.13 కోట్ల ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలి



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
గీత కార్మికులకు రావాల్సిన రూ.13 కోట్ల ఎక్స్ వెంటనే విడుదల చేయాలని, సూర్యాపేట జిల్లాకు స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధపోరాట యోధులు బొమ్మగాని ధరభిక్షం పేరును పెట్టాలని తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత పనివారల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం శనివారం హైదరాబాద్ హిమాయత్ మగ్దూంభవన్ లో జరిగింది. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమం పూర్తయ్యేలోగా రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న గీత కార్మికుల బకాయిలను చెల్లించాలి.560 జిఓ ప్రకారం వన పెంపకానికి భూములు కేటాయించాలి. కార్మికులకు భద్రత కిట్లు అందించాలి. ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోనట్లయితే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో గీత పనివారల సంఘం ఉపాధ్యక్షులు కెవిఎల్,పబ్బు వీరస్వామి,ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలు గౌడ్,సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం, కార్యదర్శి మారగోని ప్రవీణ్ నాయకులు దూసరి శ్రీరాములు, బూడిగ సైదులు, యాదయ్య, నాగార్జున, సుధాకర్,శ్రీశైలం, టి.రాములు గౌడ్, డిజి.నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యం, ప్రేమానురాగాలకు ప్రతీకలైన మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

### కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, భాగ్యనగర్ కాలనీ, జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, 18వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి బాయ్ చందులాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి విశాల మాట్లాడుతూ మహిళా సాధికారత,సమానత్వం, సమన్యాయం పై దృష్టి సారిస్తూ క్రియాశీలమైన సందేశంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. మహిళలు స్వాభావికంగా అసాధారణమైన వారని,మహిళల బలం,ధైర్యం కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఎంతో మేలు చేస్తుంది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్,యజమాన్యం, సిబ్బంది,విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షాద్‌నగర్ మున్సిపాలిటీలో మహిళ దినోత్సవ వేడుకలు

### -మహిళా కౌన్సిలర్లకు, సిబ్బందికి ఘన సన్మానం





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్‌నగర్ పురపాలక సంఘంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో రెండవ రోజు కార్యక్రమం శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ బసవేశ్వర్,వైస్ చైర్‌పర్సన్ అందే మోహన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్‌పీలు (ఆర్ పి లు),పారిశుధ్య కార్మికులు,అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ కౌన్సిలర్లు, మహిళ పారిశు ధ్య కార్మికులు, ఆర్‌పీలు మహిళా అధికారులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది

# ఘనంగా ఒడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణ





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
స్వాతంత్ర్య సమర యోధుడు రెనాటి వీరుడు ఒడ్డె ఓబన్న యొక్క విగ్రహాన్నీ హయత్ నగర్ మండల కేంద్రంలో వడ్డెర సంఘం నాయకులు ఎత్తిరీ భీమ్ రాజ్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు శివకుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘ నాయకులు బీసీ సంఘ నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఈ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కమిటీ చైర్మన్ ఎత్తిరీ భీమ్ రాజ్ మాట్లాడుతూ,వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరభేరి మోగించి బ్రిటిష్ పాలకుల పాలనపై సమర శంఖారావం పూరించి బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి గడగడలాడించిన సమరయోధుడు ఓబన్న అని అన్నారు.ఒడ్డే ఓబన్న అంటే ధైర్యం త్యాగం సామాజిక న్యాయం అని కొనియాడారు.వడ్డే ఓబన్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆయన యొక్క జయంతి వర్ధంతిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అని అన్నారు.వారి యొక్క జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని రాబోయే తరాలకు వడ్డే ఓబన్న జీవిత చరిత్ర తెలియజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయన యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారురాష్ట్ర ప్రభుత్వం ఒడ్డెర సామాజిక వర్గాన్ని గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రతి మండల గ్రామ కేంద్రాలలో ఒడ్డే ఓబన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ తాజా మాజి కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి,టిపిసిసి నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నగౌని రవీందర్,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ సాగర్ కమిటి సభ్యులు మోసస్ మారి,అంబేద్కర్ జయంతి వర్ధంతి ఉత్సవాల కమిటీ నాయకులు పారంద స్వామి,ఎర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్,25వ, వార్డు కౌన్సిలర్ పెంటయ్య,27వ, వార్డ్ కౌన్సిలర్ మురళి మోహన్(అప్పీ)లను ఘనంగా సన్మానించిన కుమ్మరి సంఘం నేతలు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీలో వెనకబడిన కులాలకు వెన్నుగా ఉండాలని నివేదిక అందించిన సంఘం అధ్యక్షులు నడికుడ శ్రీశైలం,ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన షాద్ నగర్ చైర్మెన్ అగ్గనూరు బసవేశ్వర్,షాద్ నగర్ కుమ్మరి సంఘం బంధువులు ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా వారికి చైర్మెన్ పదవి రావటం చాలా సంతోషంగా ఉందని అభివర్ణించారు. మరియు అధ్యక్షులు మాట్లాడుతూ, కుమ్మరి కులం వారు చాలా వెనుక బడ్డారు వారికి ప్రభుత్వం నుండి సహాయం చేసి ఆదుకోవాలని కుమ్మరి సంఘం సంక్షేమ భవనం కోసం మున్సిపల్ లో భూమి



కేటాయించాలని విన్నవించుకున్నారు. దీనికి చైర్మెన్ సానుకూలంగా స్పందించారు.ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీశైలం,సంఘం ప్రధాన కార్యదర్శి రాయికల్



శ్రీనివాస్,షాద్ నగర్ సంఘం ముఖ్య నాయకులు నేతలు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు

## :సీపీ అవినాష్ మొహంతి, ఐపీఎస్..








**ప్రజావినికిడి,(ఉప్పల్):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మల్కాజ్‌గిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పోలీసుల వివిధ విభాగాలకు చెందిన మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ పోలీసు కమిషనర్ శ్రీ అవినాష్ మొహంతి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, మహిళలు అపారమైన సంకల్ప సామర్థ్యాన్ని కలిగి ఉంటారని పేర్కొన్నారు. అంకితభావం మరియు నిబద్ధతతో, మహిళలు ప్రతి రంగంలోనూ విజయం సాధించగలరని ఆయన అన్నారు. మహిళలు అద్భుతమైన పురోగతి సాధిస్తున్నారని అలాగే వివిధ రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని ఆయన మరింతగా నొక్కి చెప్పారు. స్త్రీలను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని మరియు నేడు దేశవ్యాప్తంగా అనేక రంగాలలో మహిళలు నాయకత్వ పాత్రలు పోషిస్తున్నారని కమిషనర్ నొక్కి చెప్పారు. మహిళా పోలీసు అధికారులు తమ విధులను నమ్మకంగా, అంకితభావంతో, ధైర్యంగా నిర్వర్తించాలని, వృత్తిపరమైన వ్యక్తిగత బాధ్యతలను సమర్థవంతంగా సమతుల్యం చేసుకోవాలని ఆయన ప్రోత్సహించారు.
మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్‌లోని మహిళా సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు, లా & ఆర్డర్, ట్రాఫిక్, నేర పరిశోధన మరియు మహిళా భద్రత వంటి వివిధ విభాగాలలో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస అలాగే ఇతర సామాజిక సమస్యల బాధితులకు మద్దతు అదేవిదంగా కౌన్సెలింగ్ అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలు యువతరానికి స్ఫూర్తిదాయకంగా పనిచేస్తాయని మరియు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ మహిళా సిబ్బంది సంక్షేమం, భద్రత అలాగే వృత్తిపరమైన వృద్ధిని నిర్ధారించడానికి కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఇతర అతిథి వక్తలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఆరోగ్యం, ఆహారం పోషకాహారం, ఆర్థిక నిర్వహణ మరియు మనస్తత్వశాస్త్రం వంటి వివిధ అంశాలపై సెమినార్లు ఇచ్చారు.
మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లోని అనేక మంది సీనియర్ అధికారులు, డిసిపిలు, మహిళా పోలీసు అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్" బెస్ట్ డాక్యుమెంటరీ ఫిలిం అవార్డు



**ప్రజావినికిడి, (అంబర్ పేట్):**
యూనిటీ ఏ మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్ డాక్యుమెంటరీ ఫిలింకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మక అవార్డ్స్ లో భాగంగా డాక్యుమెంటరీ సినిమాకి "తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్" బెస్ట్ డాక్యుమెంటరీ అవార్డు ఇచ్చినందుకుగాను తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ కమిటీ వారికి కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షులు రాపోలు జ్ఞానేశ్వర్ ప్రధాన కార్యదర్శి పెద్ది జగదీష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తడక యాదగిరి, పొట్టబత్తిని జ్ఞానేశ్వర్ కృతజ్ఞతలు తెలియజేశారు. నిజాంపై పోరాటం, ముల్కి ఉద్యమం, తెలంగాణ తొలి దశ ఉద్యమానికి తన క్యాబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికై వెన్నుదన్నుగా నిలిచి, మలిదశ ఉద్యమంలో సైతం తన సర్వస్వం త్యాగం చేసిన త్యాగమూర్తి, సామాజిక న్యాయ స్ఫూర్తికుడు, బహుజన నాయకుడు, తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను డాక్యుమెంటరీ ఫిలింగా నిర్మించిన నిర్మాత తిరందాసు ధనుంజయ డైరెక్టర్ బడుగు విజయ్ కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఫిలిం అవార్డ్స్ కమిటీ వారికి కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర డాక్యుమెంటరీ ఫిలింకు బెస్ట్ డాక్యుమెంటరీ ఫిలిం అవార్డు ఇచ్చినందుకు రానున్న తరాల వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు.

# డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ శాంతికి భంగం




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
జవహర్ లాల్ నేహ్రూ నేతృత్వంలోని ప్రభుత్వం అలీనోద్యమానికి నాయకత్వం వహించి, ప్రపంచ శాంతికి కృషి చేయగా, ప్రస్తుత మోదీ ప్రభుత్వం మాత్రం అమెరికాకు దాసోహమైందని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంఎల్ పల్లా వెంకట రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ మగ్దూంభవన్ శనివారం అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐప్సో) రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ రచించిన 'ప్రపంచ శాంతి కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం' అనే పుస్తక పరిచయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా, పల్లా వెంకట్ రెడ్డితో పాటు మాజీ ఎంఎల్ ఐప్సో జాతీయ నాయకులు కె.యాదవ రెడ్డి, ఐప్సో నాయకులు ఓబేదుల్లా కోత్వాల్, డాక్టర్ డి.సుధాకర్, పి.ప్రేమ్ పావని హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ రెండు ప్రపంచ యుద్ధాలతో అనేక దేశాలు తీవ్రమైన సంక్షోభాల్లో కూరుకపోయాయని అన్నారు. సోవియేట్ యూనియన్ నేతృత్వంలో సోషలిస్ట్ శిబిరం ఉండటం వల్లనే మూడవ ప్రపంచ యుద్ధం రాలేదన్నారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచ శాంతికి భంగం వాటిల్లిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలతో ప్రపంచంలో ఆర్థిక మాద్యం వచ్చే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కెవిఎల్ 24 పుస్తకాలు రాయడం సాధారణ విషయం కాదన్నారు. ప్రపంచ శాంతి కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం అనే పుస్తకం ప్రతిఒక్కరూ చదవాలన్నారు.

# మహిళలు వ్యక్తులు కాదు మహా శక్తులు




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
మహిళలు వ్యక్తులు కాదని మహా శక్తులని తమపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు సంసిద్ధం కావాలని పలువురు మహిళా సమాఖ్య నేతలు పిలుపు నిచ్చారు. 116వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళా ఫోరం గ్రేటర్ హైదరాబాద్ సమితి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ సత్యనారాయణ రెడ్డి భవన్ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ పతాకాన్ని భారత జాతీయ మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు ఆరుట్ల సుశీల దేవి ఆవిష్కరించారు. 'దోపిడీ, హింస, అసమానతలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళల పోరాటం' అనే అంశంపై సదస్సు జరిగింది. శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేంపావని, మహిళా సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు పడాల నళిని అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎన్ జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కె.రజని, సీనియర్ నాయకురాలు ఆరుట్ల సుశీలదేవి, ఎన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎన్.కరుణ కుమారి, ఎన్ సీనియర్ నాయకురాలు సరళా దేవి, ఎన్.ఛాయాదేవి, మహిళా సమాఖ్య కార్యదర్శి చక్రిబాయి, ఉపాధ్యక్షురాలు అంజూమ్, మేడ్చల్ మల్కాజ్ జిల్లా శాఖ కార్యదర్శి జె.లక్ష్మి, రంగారెడ్డి జిల్లా శాఖ కార్యదర్శి ఫమీదా, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రజని మాట్లాడుతూ 115 ఏళ్ల క్రితం మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులు నేడు ఒక్కక్కటిగా హరించబడుతున్నాయని, ఈ చర్యలకు వ్యతిరేకంగా నాటి ఉద్యమస్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రేం పావని మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా పని చేసే మహిళలు అనేక ఉద్యమాల ద్వారా తమ హక్కులతో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కూడా సాధించుకున్నామని అన్నారు. ఎన్.జ్యోతి మాట్లాడుతూ, మహిళలది నిత్యం పోరాటాల బతుకేనని, దశావతారాలు ఎత్తినా వారి కష్టాలు మాత్రం తీరడం లేదన్నారు. అనేక ఉద్యమాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఓ పోరాట దినంగా, ప్రతిఘటన రోజుగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# లాలాగూడలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్ దాడి..

## నలుగురు వ్యక్తుల అరెస్ట్..



**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**
కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసే కంపెనీలు, వ్యక్తులపై హైదరాబాద్ పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. హైదరాబాద్ సిటీ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (సికింద్రాబాద్ జోన్) బృందం, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, లాలాపేటలోని జనప్రియ అపార్ట్‌మెంట్ సమీపంలో ఉన్న 'ఝూన్సీ' అల్లం వెల్లుల్లి పేస్ట్ గోడౌన్‌పై దాడి చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 84/2026 బం/ం 318(4), 275, 223, తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేయడమైనది. మొత్తం అల్లం వెల్లుల్లి పేస్ట్ 1915 కేజీలు (వివిధ పరిమాణాల బాక్సులలో 18 ప్లాస్టిక్ టబ్బులలో)ఎసిటిక్ యాసిడ్:30 కేజీలు.క్సాంతమ్ గమ్:సుమారు 10 కేజీలు.యంత్రాలు: గ్రైండర్/మిక్సింగ్ మెషిన్ (1), వెయింగ్ మెషిన్ (1),ప్యాకింగ్ మెషీన్లు (2).ముడి అల్లం, వెల్లుల్లి (80 కేజీలు),డేట్ స్టాంపులు (4), ఝూన్సీ-వీ పేరుతో ఉన్న లేబుల్స్ (86) స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు నీల వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ వినోద్ అలాగే ఇతర వర్కర్ల సహాయంతో లాలాపేటలో ఈ గోడౌన్‌ను నిర్వహిస్తున్నారని వీరు అత్యంత అపరిశుభ్రమైన పరిస్థితుల్లో, అల్లం వెల్లుల్లి పేస్ట్‌కు ఎసిటిక్ యాసిడ్ వంటి రసాయనాలను కలిపి, ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా చేస్తున్నారు. అనంతరం వీటిని ప్లాస్టిక్ కంటైనర్లలో ప్యాక్ చేసి, నకిలీ బ్రాండ్ లేబుల్స్, స్టాంపులు వేసి వివిధ కిరాణా షాపులకు, వినియోగదారులకు సరఫరా చేస్తూ అక్రమంగా లాభాలు గడిస్తున్నారు.
ఈ దాడిని సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జె. రాజశేఖర్, లాలాగూడ ఇన్‌స్పెక్టర్ టి. అశోక్ కుమార్, ఎస్.ఐ ఎస్.రాజు, ఎస్.ఐ రాజేశ్వర్ రెడ్డి వారి బృందం, అందె శ్రీనివాసరావు అడిషనల్ డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, టాస్క్ ఫోర్స్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**గతంలో టాస్క్ ఫోర్స్ దాడులు చేసి కేసులు పెట్టిన పట్టించుకోని యజమాని..**

గతంలో సైతం ఈ కల్తీ అల్లం వెల్లుల్లి తయారు చేసే కంపెనీ పై స్థానికులు ఫిర్యాదు చేయడంతో రిపోర్టర్లు పత్రికలో కథనాలు చేస్తే టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి కేసు నమోదు చేసినారు. అయిన అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీదారుడు కేసును లెక్కచేయకుండా తిరిగి అదే పద్ధతిలో తయారు చేయడం ప్రారంభించారు. దాన్ని తెలుగులోకి తీసుకురావడానికి రిపోర్టర్లు వెళితే వాళ్లని రాజకీయ వ్యక్తులకు గురి చేయడంతో పాటు బెదిరింపులకు దిగిన సంఘటనలు ఉన్నాయి. ఈ దాడులతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లకు మాజీ ఎంపీడీవో శరత్ చంద్ర బాబు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్,కౌన్సిలర్లను మాజీ ఎంపీడీవో శరత్ చంద్ర బాబు, వ్యాపారవేత్త డి.వాసు ఆధ్వర్యంలో వాసవి క్లాత్ మర్చంట్ నందు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శరత్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు మంచి సేవ చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని చైర్మన్,కౌన్సిలర్లకు సూచించారు,కార్యక్రమంలో నూతన చైర్మన్ బసవేశ్వర్, విశాల విశ్వం అప్ప,కౌన్సిలర్లు విజయలక్ష్మి ఒగ్గు కిషోర్,లక్ష్మీ ప్రసన్న వేణు గోపాల్,మురళీమోహన్ (అప్పి),అనిత రఘునాథ యాదవ్,రిజ్వానా బేగం ముబారక్ అలీ ఖాన్,నేతలు బాబర్ అలీ ఖాన్, ఎండి ఇబ్రహీం,స్థానిక నేతలు తదితర నాయకులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో చిన్నారుల మిస్సింగ్ కలకలం

## పదేళ్ల లోపు ఐదుగురు చిన్నారలు అదృశ్యం -రంగంలోకి దిగిన పోలీసులు

కామారెడ్డి,**మార్చి7ప్రజావినికిడి**
కామారెడ్డి పట్టణంలోని గంటల వ్యవధిలోనే చిన్నారుల మిస్సింగ్ కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు అదృశ్యం కావడం ఆందోళనకు గురిచేస్తోంది. అదృశ్యం అయిన వాళ్ళంతా 10 ఏళ్ల లోపు పిల్లలే. కామారెడ్డి పట్టణంలోని సంగి కాలనీకి చెందిన సింహాద్రి(10), విజయ్(9) అనే ఇద్దరు చిన్నారులు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం దాటినా పిల్లలు రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.
మరోవైపు.. ఆర్బీ నగర్ కాలనీకి చెందిన అక్కాచెల్లెళ్లు అదృశ్యం కావడం మరింత భయాందోళనకు గురిచేస్తోంది. సీపాత్(8), అయాత్(7), మరియం(5) అనే ముగ్గురు పిల్లలను వారి తండ్రి ఆటోలో తీసుకువెళ్లి ఒక షాపు వద్ద వదిలిపెట్టాడు. కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి చూసేసరికి అక్కడ వాళ్లు కనిపించకుండా పోయారు. చిన్నారు అదృశ్యంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. బాధిత కుటుంబాల ఇంటికి వద్దకు వెళ్లిన కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి వివరాలు సేకరించారు. కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ ఆధ్వర్యంలో పోలీసులు 3 బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

# 9వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ప్యాట అశోక్






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం రోజు న 9వ వార్డులోని విజయనగర్ కాలనీ హనుమాన్ దేవాలయ వెనకల పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ఆఫీసర్,ఆర్ పి,మున్సిపల్ జవాన్,మున్సిపల్ సిబ్బంది,వాటర్ మెన్,9వ వార్డు కాలనీవాసులు,యువకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం కాలనీలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని తడి చెత్త పొడి చెత్త వేరుచేసి చెత్త సేకరించే బండిలో వేయాలని అవేర్నెస్ ప్రోగ్రాం చేపట్టడం జరిగింది.

# వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుహర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఏఎస్ రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, రామంతపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు,సుర్వి మురళి గౌడ్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, ఎడవల్లి నరసింహా తదితరులు వేం నరేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు .

# 99 రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

## హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల పక్రియ పూర్తిచేయాలి

## పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్,మార్చి7ప్రజావినికిడి** ప్రజాపాలన– ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఒరాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల గడువు ముగిసిపోయిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. ÷శిటాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు. డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించి,సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ప్రజావినికిడి,(రంగారెడ్డి)** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా గజిటెడ్ ఆఫీసర్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు. విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు. పురుషులు, స్త్రీల కంటే ముందు మనం మనుషులం, ఆడ,మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం,స్త్రీ పురుషులిద్దరు ఒక బండికి జోడేద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళా అని, కుటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు. మనందరికీ అమ్మే మొదటి దైవం, మానందరిని ముందుండి నడిపిస్తుందని తెలిపారు. పాత కాలంలో మహిళల పట్ల వివక్షత ఉండేదని,కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. మారుతున్న నేటి కాలంలో అక్షరాస్యత టెక్నాలజీ పెరగడం ద్వారా ఈ వివక్ష తగ్గిందని అన్నారు. అబ్బాయిలను అమ్మయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు. కుటుంబం, కుటుంబంలోని బంధాలు, విలువలు మర్చిపోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ద తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతిఫలాలను మహిళలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వరంగంలో ఉన్న మనందరం కృషి చేయాలన్నారు. జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పని చేస్తున్నారని, అందరూ బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైన ఉందని తెలిపారు. మహిళలు ఏదైన సాధించగలరని తెలిపారు.

అనంతరం జిల్లా అధికారులకు, ఉత్తమ మహిళా సిబ్బందికి,ఆటల పోటీలలో గెలుపొందిన మహాళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, పిడి డీఆర్డీఏ శ్రీలత, ఎస్.సి.కార్పొరేషన్ ఈడీ పద్మావతి, మత్సశాఖ అధికారి పూర్ణిమ, అడిషనల్ పిడి సుభాషిణి, డీఎంహెచ్ఓ లలిత దేవి,రంగారెడ్డి టీజీవోస్ అసోసియేషన్,ప్రెసిడెంట్ డాక్టర్ రామారావు,శాంతి శ్రీ,రేవతి, అలివేలు, మహేశ్వరి,బాలేశ్వరి,రాణి, జ్యోత్స్న,కలెక్టరేట్ మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి టీకా కు సంబంధించి పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
శనివారం రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి,హేచ్ పి వి టీకా కార్యక్రమానికి సంబంధించిన అవగాహన పోస్టర్ ల ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో విడుదల చేశారు. బాలికల సంరక్షణ కోసం నిర్వహించనున్న హెచ్ పి వి టి కా కార్యక్రమాన్ని ఆదివారం బుద్వేల్ రాజేంద్రనగర్ లో జిల్లా కలెక్టర్ ప్రారంభించనున్నారని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలిత దేవి తెలిపారు. ఈ టీకా కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుందని జిల్లాలోని బాలికలు సర్వైకల్ క్యాన్సర్( గర్భాశయం ముఖ క్యాన్సర్ )నుండి రక్షించడానికి ఈ హేచ్ పి వి టీకా ఇవ్వబడుతుందని జిల్లా వైద్య అలాగే ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. జిల్లాలో ఈ టీకా జిల్లా ఆస్పత్రికి కొండాపూర్ , ఏరియా ఆసుపత్రి వనస్థలిపురం , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు,షాద్ నగర్ ,చేవెళ్ల, శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం. హయత్ నగర్ లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. 14 సంవత్సరాల వయసు గల బాలికలు ఈ టీకా కోసం అర్హులు.. ఈ టీకా తీసుకోవడానికి బాలికలు తల్లిదండ్రులతో పాటు ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు. హెచ్ పి వి టీకా వల్ల గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి రక్షణ కల్పిస్తుందని,భవిష్యత్తులో మహిళల ఆరోగ్యాన్ని కాపాడుటలో కీలకపాత్ర పోషిస్తుంది. ఇది సురక్షితమైనది ప్రభావంతమైన టీకా అని తెలిపారు. చిన్న వయసులో టీకా తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లాలోని అర్హత కలిగిన ఈ బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమీప టీకా కేంద్రాల్లో హెచ్ పి వి టీకా తీసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్ తెలిపారు .

ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు,జిల్లా వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చ్ 28వ తేదీన జాతీయ లోక్ అదాలత్

## లోక్ అదాలత్ సందర్బంగా పోలీస్ బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం

## సమీక్ష సమావేశం నిర్వహించిన 16వ అదనపు జిల్లా జడ్జి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి

## కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):** పట్టణంలో మార్చ్ 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ సందర్భంగా షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించబడిందిచిన్న చిన్న కొట్లాటలు,గొడవలు,వ్యక్తిగత దూషణలు,బ్యాంకులకు సంబంధించిన కేసులు,చెక్ బౌన్స్ కేసులలో నిరంతరం కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ ద్వారా ఆయా కక్షిదారులను రాజీపరిచి కేసులను తీసివేసే కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి పోలీసు బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి పాల్గొన్నారు. ఈ సమావేశంలో లోక్ అదాలత్ లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించే విధంగా పోలీసులు బ్యాంకు అధికారులు ప్రయత్నం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో న్యాయమూర్తులతో పాటు షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ,నూతన ఇన్స్పెక్టర్ కే సీతారాం, కొత్తూరు ఎస్సై జి.నర్సయ్య, నందిగామ ఎస్ఐ పి ప్రసాద్,కేశంపేట ఎస్సై నరహరి,
కొందుర్గు ఎస్సై బి వెంకటేష్,చౌదర్ గూడా ఎస్సై కే విజయ్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్లు పి.రఘువీర్ , బి.దీప్తి,సీ.రాజశేఖర్,డి.హనీష్ లతో పాటు కోర్టు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 16వ జిల్లా అదనపు జడ్జి ఎస్.స్వాతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్స్పెక్టర్ కే. సీతారాం

పదవీ బదిలీపై వచ్చి నూతనంగా షాద్ నగర్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే సీతారాం,16వ జిల్లా అదనపు జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డిని శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా జడ్జి స్వాతి రెడ్డి, ఇన్స్పెక్టర్ సీతారాంకు అభినందనలు తెలియజేస్తూ మార్చి 28న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేవిధంగా చొరవ చూపాలని కోరారు.



# ఓపిక లేని ఇన్చార్జి మంత్రి

# మాకొద్దు బాబోయ్..



**మంత్రికి సమస్య వినే ఓపిక లేదు, ప్రజలకు తీరుస్తాడని నమ్మకం లేదు..**

**గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం తీరుపై ప్రజలు ఆగ్రహం..**

**ఓడిపోయినప్పుడే బాగుండే, గెలిపించిన పాపానికి మా సమస్యలే వింటలేడు..**

**మంత్రి కోసం ప్రజలు గంటల కొద్ది పడిగాపులు, ఎప్పుడు వస్తాడో తెలియదు ఎప్పుడు వెళితాడో తెలియదు..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గ్రేటర్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఆశతో ప్రజలు వస్తున్నా,గంటల కొద్దీ ఎదురు చూసి నిరాశతో తిరిగి వెళ్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు వేచి చూడాలని మంత్రి ఎప్పుడు ప్రజల సమస్యలు వినడానికి వస్తాడు ఆయనకే తెలియదు.ఒకవేళ తయారై వచ్చిన ఆగమాగం గందరగోళం.గేటు కాడ నిలబడి రెండు నిమిషాలు కూడా ప్రజల సమస్యలు అస్సలు వినడు, వాళ్లు ఇచ్చే వినతి పత్రాలు తీసుకొని వాళ్ల పిఏలకు ఇచ్చి బయటికి పంపిస్తారని మంత్రికి సమస్యలు చెప్పుకోవడానికి వచ్చి గంటల కొద్ది నిరీక్షణ చేసిన ఓపిక లేని మంత్రి మాకొద్దు అంటూ గ్రేటర్ హైదరాబాద్ వాసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించుకుంటున్నారు.ఇక మంత్రుల గన్మెన్ల



మంత్రి కోసం ప్రజలు గంటల కొద్ది పడిగాపులు, ఎప్పుడు వస్తాడో తెలియదు ఎప్పుడు వెళితాడో తెలియదు..

### సమస్యల పరిష్కారం కాకుండా నిరాశే మిగులుతోందా.?

గ్రేటర్ పరిధిలో రహదారులు, డ్రైనేజ్,చెత్త సమస్యలు,అక్రమ నిర్మాణాలు,వీధి దీపాలు,నీటి సమస్యలు వంటి అనేక సమస్యలతో ప్రజలు అధికారులను ఆశ్రయిస్తుంటారు. వారు స్పందించకపోవడంతో పాటు ప్రజలను ఇబ్బంది పెట్టే వాటిపై చివరి ఆశగా మంత్రి పొన్నం వద్దకు వెళ్లినా అక్కడ కూడా సమస్యలకు పరిష్కారం లభించడం లేదని విమర్శలు వస్తున్నాయి. కొంతమంది కాంగ్రెస్ మంత్రుల దగ్గరికి పోవడమే తమ బుద్ధి తక్కువ అనుకోవడంతోపాటు సమయం, ప్రయాణ కష్టం, డబ్బులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హడావుడి అంతా ఇంతా కాదు అబ్బో సాక్షాత్ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి దగ్గర కూడా ఇంత ఓవరాక్షన్ ఉండదు కానీ తెలంగాణలో ముఖ్యమంత్రి మంత్రుల పి.ఏ గన్ మెన్ ల హడావుడి చూస్తే నవ్వొస్తుంది మూడునాళ్ల ముచ్చట కూడా గిట్ల చేయాలా అనిపిస్తోందని ప్రజలు నవ్విపోతున్నారు.

### మంత్రుల వ్యవహారంతో కాంగ్రెస్ పై ప్రజల ఆగ్రహం..

మంత్రికి సమస్య విని ఓపిక ఉండదు, పరిష్కారం మాత్రం అసలే ఉండదు. అనే వ్యాఖ్యలు కూడా ప్రజల్లో వినిపిస్తున్నాయి. సమస్య తీరుతుందనే ఆశతో వచ్చే ప్రజలకు చివరకు మిగిలేది నిరాశ మాత్రమేనని అంటున్నారు. గంటల సమయం వృథా చేసుకొని తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు మండిపడుతున్నారు.

### గ్రేటర్ ఇన్‌చార్జ్ మంత్రిగా పొన్నం పూర్తిగా విఫలమా.?


గ్రేటర్ హైదరాబాద్‌కు ఇన్‌చార్జ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ పై రోజురోజుకూ ప్రజల నుండి తీవ్ర విమర్శలు పెరుగుతున్నాయి. ప్రజల సమస్యలను వినే ఓపిక అస్సలు లేకపోవడం,వినిన సమస్యలకు పరిష్కారం చూపే చర్యలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ప్రజలు తమ సమస్యలతో మంత్రి కార్యాలయానికి, మినిస్టర్ క్వార్టర్స్ కు వస్తే గంటల కొద్దీ పడిగాపులు కాయాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచే కార్యాలయం ఎదుట వేచి చూసినప్పటికీ చివరకు మంత్రి వద్దకు చేరుకునే అవకాశం కూడా రాకపోవడం సాధారణమైందని బాధితులు వాళ్ల బాధని చెబుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసహనందానికి తోడు ప్రభుత్వంలో మంత్రుల వ్యవహార శైలిపై కూడా ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

ప్రభుత్వానికి కేవలం రెండేళ్లు పూర్తవుతున్న సమయంలోనే మంత్రులపై ఇలాంటి తీవ్ర విమర్శలు రావడం ఆందోళన కలిగించే అంశమని విశ్లేషకులు అంటున్నారు.
ప్రజలు ఆశించిన విధంగా పాలన లేకపోతే వచ్చే మూడు సంవత్సరాలు ఎలా ఉంటాయన్న ప్రశ్న కూడా ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తోంది. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఇక ముందు మిగిలిన కాలంలో ప్రజలకు నరకమేనా.? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.
ప్రజల సమస్యలు వినే సంస్కృతి ప్రజా ప్రతినిధులకు చాలా అవసరం
ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు వినడం,వాటికి పరిష్కారం చూపడం ప్రజా ప్రతినిధుల ముఖ్య బాధ్యత.కానీ ప్రస్తుతం తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.
ప్రజలు ఎంతో ఆశతో వచ్చే కార్యాలయాలు నిరాశతో తిరిగి వెళ్లే కేంద్రాలుగా మారితే అది పాలనకు మంచిది కాదని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ తన వ్యవహార శైలిని మార్చుకొని ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా ఓపిక తెచ్చుకొని సాధ్యమైనంత త్వరగా ఉదయం ప్రజల ముందుకు రావాలని లేకపోతే ప్రజా ఆగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. దీనితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ప్రభావం పడి అసలు ఉనికికే నష్టం తెచ్చే పరిస్థితులు ఏర్పడతాయని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# అనాదిగా మహిళ

# పరమ పూజ్యనీయం




**మార్చి7ప్రజావినికిడి**



భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోకపోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరవించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది.
ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# బుమ్రా కూడా మనిషేనని, తప్పులు చేయవచ్చు

## ● న్యూజిలాండ్ ఆటగాడు గ్లెన్ ఫిలిప్స్




సెమీఫైనల్లో అద్భుతమైన విజయం సాధించిన తర్వాత, టీమిండియా టైటిల్‌కు కేవలం ఒక అడుగు దూరంలో ఉంది, కానీ న్యూజిలాండ్ ఇప్పటికే మ్యాచ్‌కు ముందే తన వ్యూహాన్ని స్పష్టం చేసింది. స్టార్ న్యూజిలాండ్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ఆసక్తికరమైన ప్రకటన చేస్తూ, అతను కూడా మనిషేనని తప్పులు చేయగలడని చెప్పాడు. నిజానికి, టీ20 ప్రపంచ కప్ 2026 సెమీ-ఫైనల్లో, భారత జట్టు ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అధిక స్కోరును నమోదు చేసింది . డెత్ ఓవర్లలో బుమ్రా అద్భుతమైన బౌలింగ్ జట్టు విజయాన్ని ఖాయం చేసింది. బుమ్రా ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని, న్యూజిలాండ్ ఆటగాళ్లు కూడా పూర్తిగా సిద్ధంగా మైదానంలోకి దిగేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఫైనల్‌కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో గ్లెన్ ఫిలిప్స్ మాట్లాడుతూ, బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడని, కానీ ప్రతి ఆటగాడిలాగే, అతను కొన్నిసార్లు తప్పులు చేస్తాడని చెప్పాడు. "బుమ్రా ఒక తెలివైన బౌలర్, చాలా వైవిధ్యం కలిగి ఉంటాడు. అతను చాలా కచ్చితమైన యార్కర్లను వేస్తాడు, ముఖ్యంగా డెత్ ఓవర్లలో, కానీ అతను కూడా మానవుడే, అతను ఒక రోజు తప్పు చేస్తే, మనం ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నాడు. ఫిలిప్స్ కూడా తన జట్టు ఒకో వ్యూహంతో మైదానంలోకి దిగదని చెప్పాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ పరిస్థితులకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకుంటారని వెల్లడించారు. బౌలర్లకు అనుగుణంగా తమ లైన్ అండ్ లెంగ్త్‌ను మార్చుకుంటారు. బుమ్రా నాలుగు ఓవర్లు వేయడం కూడా తమకు అనుకూలంగా మార్చుకోవాలని న్యూజిలాండ్ జట్టు భావిస్తోంది.

# "భారత్ ఫ్యాన్స్‌ను సైలెంట్ చేస్తాం!"

## ● టీమ్ఇండియా అభిమానులకు న్యూజిలాండ్ కెప్టెన్ వార్నింగ్!



టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ పోరుకు సమయం ఆసన్నమైన వేళ, మైదానం వెలుపల మాటల యుద్ధం మొదలైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న తుది పోరుపై కివీస్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెగలు రేపుతున్నాయి. గతంలో 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ అన్న మాటలనే ఇప్పుడు సాంట్నర్ పునరుద్ఘాటించారు. భారత అభిమానుల కేరింతలను మ్యూట్ చేస్తామంటూ గట్టిగా చెప్పారు. "ఫైనల్ మ్యాచ్ కోసం మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాము. గ్యాలరీ నిండా ఉండే భారత అభిమానుల అరుపులు, కేకలను మేము పూర్తిగా నిశ్శబ్దం చేస్తాము. 2023లో ఆస్ట్రేలియా ఎలాగైతే భారత్‌ను వారి సొంత గడ్డపై కట్టడి చేసిందో, మేము కూడా అదే పునరావృతం చేస్తాము" అని సాంట్నర్ ధీమా వ్యక్తం చేశారు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమ్ ఇండియాపైనే ఒత్తిడి ఎక్కువగా ఉందని సాంట్నర్ విశ్లేషించారు. గత టీ20 ప్రపంచకప్ ఛాంపియన్స్‌గా నిలిచిన భారత్.. ఈసారి సొంత గడ్డపై ఆడుతుండటంతో కప్ నిలబెట్టుకోవాలనే ఒత్తిడి వారిపైనే ఉంటుంది. ఈ ఒత్తిడిని ఆసరాగా చేసుకుని భారత్‌ను ఓడించడం మాకు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రదర్శనను సాంట్నర్ ప్రశంసించారు. "బుమ్రా సెమీఫైనల్లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ ఇది ఫైనల్. ఇక్కడ ఒక ఆటగాడి కంటే జట్టుగా మేము ఎలా రాణిస్తామన్నదే ముఖ్యం. బుమ్రాను ఎదుర్కోవడానికి, అలాగే భారత బ్యాటింగ్ లైనప్‌ను కట్టడి చేయడానికి మా దగ్గర పక్కా ప్లాన్ ఉంది" అని తెలిపారు. గతంలో న్యూజిలాండ్ పలుమార్లు ఐసీసీ టోర్నీల ఫైనల్స్‌కు చేరుకున్నా, ట్రోఫీని ముద్దాడలేకపోయింది. "గతంలో మేము ఫైనల్స్‌లో ఓడిపోయి ఉండవచ్చు, కానీ ఈసారి మా జట్టు భిన్నంగా ఉంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో ప్రతి ఆటగాడికి ఒక స్పష్టమైన లక్ష్యం ఉంది. ఈసారి కచ్చితంగా ట్రోఫీతోనే తిరిగి వెళ్తాం" అని సాంట్నర్ స్పష్టం చేశారు.

# చరిత్ర సృష్టించిన ఎనాబెల్ సదర్లాండ్



ఒకవైపు భారత్ వేదికగా పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ ఫీవర్ ఊపేస్తుంటే.. మరోవైపు ఆస్ట్రేలియా గడ్డపై మహిళల క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు నమోదైంది. భారత్, ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆసీస్ స్టార్ ఆల్ రౌండర్ ఎనాబెల్ సదర్లాండ్ చరిత్ర సృష్టించింది. పర్త్ వేదికగా జరుగుతున్న ఈ పోరులో సదర్లాండ్ తన బ్యాటుతో టీమిండియా బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టి, మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సదర్లాండ్ అద్భుతమైన సెంచరీ (129 పరుగులు) సాధించింది. విశేషం ఏంటంటే.. మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు బాదిన తొలి బ్యాటర్ గా ఆమె రికార్డు సృష్టించింది. 2024లో సౌతాఫ్రికాపై డబుల్ సెంచరీ (210), 2025లో ఇంగ్లండ్‌పై 163 పరుగులు చేసిన సదర్లాండ్, ఇప్పుడు భారత్‌పై సెంచరీతో హ్యాట్రిక్ పూర్తి చేసింది. కేవలం 7 టెస్టుల కెరీర్‌లోనే 4 సెంచరీలు బాదిన ఆమె, మహిళా క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది.

# వరుణ్ స్థానంలో సిరాజ్ జట్టులోకి !




మరికొద్ది గంటల్లో టీ20 ప్రపంచకప్ 2026 విజేత ఎవరో తేలిపోనుంది! అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం అనగా మార్చి 8వ తేదీ జరగనున్న ఈ సూపర్ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమ్ఇండియా మేనేజ్‌మెంట్‌ను 'ప్లేయింగ్ ౹×' ఎంపిక తీవ్రంగా కలవరపెడుతోంది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించినప్పటికీ, భారత బౌలింగ్ విభాగంలో కొన్ని లొసుగులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్ టీమ్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నప్పటికీ, సెమీఫైనల్‌లో వరుణ్ దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో బౌలింగ్ సంధించి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. వరుణ్ ప్రతి బంతికి అతిగా ఆలోచిస్తూ తన మార్క్‌ను కోల్పోతున్నాడనే వాదన వినిపిస్తుంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ అతనికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించినప్పటికీ, భారత బౌలింగ్ విభాగంలో కొన్ని లొసుగులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్ టీమ్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నప్పటికీ, సెమీఫైనల్‌లో వరుణ్ దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో బౌలింగ్ సంధించి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. వరుణ్ ప్రతి బంతికి అతిగా ఆలోచిస్తూ తన మార్క్‌ను కోల్పోతున్నాడనే వాదన వినిపిస్తుంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ అతనికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కివీస్ జట్టులో నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారు. వారిని అడ్డుకోవడానికి ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ కీలకం కాగలడు. అయితే, సుందర్‌ను తీసుకోవాలంటే ఇన్-ఫామ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టడం అసాధ్యం. కాబట్టి వరుణ్ స్థానంలో సుందర్‌ను ఆడించే అవకాశాలూ ఉన్నాయి. వరుణ్ చక్రవర్తి విఫలమవుతున్న నేపథ్యంలో, అనుభవం ఉన్న కుల్దీప్ యాదవ్ పేరును కూడా మేనేజ్‌మెంట్ పరిశీలిస్తోంది. పెద్ద మ్యాచ్‌ల్లో కుల్దీప్ మ్యాజిక్ జట్టుకు ప్లస్ అవుతుందని కొందరు భావిస్తున్నారు. టీమ్ఇండియా ఐదో బౌలర్ కష్టాలు ఎదురుకానున్నాయి. శివమ్ దూబే ఎకానమీ రేట్ (14.12) ఆందోళనకరంగా ఉంది.

# కివీస్‌తో ఫైనల్ వేళ టీమ్ఇండియా హోటల్ మార్పు



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం టీమ్ఇండియాకు ఎన్నో గొప్ప విజయాలను అందించింది. కానీ అదే వేదికపై గుండెకోత మిగిల్చిన చేదు జ్ఞాపకాలు కూడా అక్కడే ఉన్నాయి. మార్చి 8న న్యూజిలాండ్‌తో జరగబోయే హై వోల్టేజ్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్ పోరుకు ముందు భారత జట్టు తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఒక నగరానికి వెళ్ళినప్పుడు ఒకే హోటల్‌లో బస చేసే అలవాటు ఉన్న టీమ్ఇండియా, ఈసారి మాత్రం తన బేస్ మార్చుకుంది. ఇది కేవలం లాజిస్టికల్ మార్పు అని అధికారులు చెబుతున్నా, సోషల్ మీడియాలో మాత్రం సెంటిమెంట్ కోణంలో అనేక రకాల ఆలోచనలు మొదలయ్యాయి. అహ్మదాబాద్ గడ్డపై మళ్లీ పాత ఫలితాలు రిపీట్ కాకుండా ఉండేందుకే జట్టు ఈ నిర్ణయం తీసుకుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిజానికి ఐటిసి నర్మదా హోటల్‌తో టీమ్ఇండియాకు కొన్ని బ్యాడ్ సెంటిమెంట్స్ ముడిపడి ఉన్నాయి. 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే వరల్డ్ కప్ ఫైనల్ సమయంలో భారత జట్టు అక్కడే బస చేసింది. ఆ రాత్రి జరిగిన ఓటమి కోట్లాది మంది భారతీయుల హృదయాలను బద్దలు చేసింది. అంతేకాకుండా, ప్రస్తుత 2026 టీ20 వరల్డ్ కప్‌లో కూడా ఇదే వేదికపై సౌతాఫ్రికాతో జరిగిన సూపర్ 8 ఓపెనర్‌లో భారత్ ఓడిపోయింది. ఈ రెండు సందర్భాల్లోనూ పాత హోటల్ లోనే ఉండటం వల్ల, ఈసారి హోటల్ మారడం భారత జట్టుకు కలిసి వస్తుందని, బ్యాడ్ సెంటిమెంట్ నుంచి బయటపడేందుకే ఈ నిర్ణయం అని అభిమానులు భావిస్తున్నారు. భారత జట్టు తన బసను ఐటిసి నర్మదా నుంచి తాజ్ స్కైలైన్‌కు మార్చుకోవడం వెనుక ఉన్న ప్రధాన కారణం ఐసీసీ నిబంధనలే. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ముందే నిర్ణయించిన ప్రకారం, ఫైనల్‌కు అర్హత సాధించిన మొదటి జట్టుకు అధికారికంగా ఐటిసి నర్మదా హోటల్‌ను కేటాయించాలి. ఈ క్రమంలో న్యూజిలాండ్ మొదట ఫైనల్‌కు చేరుకోవడంతో ఆ హోటల్ కివీస్ జట్టుకు దక్కింది. దీంతో భారత్ తాజ్ స్కైలైన్‌ను ఎంచుకోవాల్సి వచ్చింది. పైకి ఇది సాధారణ మార్పులా కనిపిస్తున్నా, జట్టుకు ఇది ఒక విధంగా కొత్త వాతావరణాన్ని, కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని కొందరు భావిస్తున్నారు. నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్ రికార్డులు చూస్తే చాలా మెరుగ్గా ఉన్నాయి. ఇప్పటివరకు ఇక్కడ ఆడిన 10 టీ20 మ్యాచ్‌లలో భారత్ 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, 3 సార్లు ఓటమి పాలైంది. కేవలం గణాంకాల పరంగా చూస్తే భారత్ ఇక్కడ ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. కానీ, వరల్డ్ కప్ ఫైనల్ వంటి భారీ మ్యాచ్‌లలో చిన్న చిన్న విషయాలు కూడా ఆటగాళ్ల మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయి. ఒక కొత్త హోటల్ కొత్త అదృష్టాన్ని తెచ్చిపెడితే, అహ్మదాబాద్ స్టోరీ లైన్ పూర్తిగా మారిపోయే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఏదేమైనా, అదృష్టం కంటే ఆటగాళ్ల ప్రతిభనే ప్రధానమైనా, ఇలాంటి మార్పులు జట్టులో సానుకూల వాతావరణాన్ని క్రియేట్ చేస్తాయనడంలో సందేహం లేదు. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న టీమ్ఇండియా, ఇప్పుడు అదే జోరును అహ్మదాబాద్‌లో కూడా చూపాలని పట్టుదలతో ఉంది. సంజు శాంసన్ వంటి ఆటగాళ్లు భీకరమైన ఫామ్‌లో ఉండటం జట్టుకు అసలైన బలం.

# అభిషేక్ శర్మ ఫామ్‌పై పెద్ద ఎత్తున చర్చ

ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 తుది ఘట్టానికి చేరుకుంది. మార్చి 8న అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో జరగనున్న ఈ మహా సంగ్రామంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే గత కొన్ని రోజులుగా టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్‌పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐపీఎల్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో వెలుగులోకి వచ్చిన ఈ యువ కెరటం.. ప్రపంచకప్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ కప్ టోర్నీలో అభిషేక్ ప్రదర్శన గణాంకాలు అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. టోర్నీ ఆరంభం నుంచి వరుసగా మూడు సార్లు డకౌట్ అవ్వడం అభిషేక్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ఒకే ఒక్క అర్ధ సెంచరీ మినహాయిస్తే.. మిగతా మ్యాచ్‌ల్లో అతను రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయాడు. దీంతో, "ఐపీఎల్ పిచ్‌లపై ఆడినంత సులభం కాదు ఐసీసీ టోర్నీలు" అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో అతడిని పక్కన పెట్టి మరో ప్లేయర్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇంతటి విమర్శల సుడిగుండంలోనూ జట్టు యాజమాన్యం.. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిషేక్ శర్మను వెనకేసుకొస్తుండటం గమనార్హం. గంభీర్ నేతృత్వంలోని కోచింగ్ బృందం అభిషేక్ శర్మను కేవలం ఒక బ్యాటర్‌గా మాత్రమే కాకుండా జట్టులో ఒక 'ఎక్స్ ఫ్యాక్టర్'గా చూస్తోంది. ఒక్కసారి అభిషేక్ ఫామ్ అందుకుంటే ప్రత్యర్థి బౌలింగ్ దాడిని చిన్నాభిన్నం చేయగలడని గంభీర్ గట్టి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చి అనవసరమైన ప్రయోగాలు చేయడం కంటే, నమ్మకమున్న ఆటగాళ్లకే మద్దతు ఇవ్వాలని మేనేజ్మెంట్ నిర్ణయించుకుంది. అభిషేక్ శర్మకు తోటి ఆటగాళ్ల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ కూడా అభిషేక్‌పై సానుకూల వ్యాఖ్యలు చేశారు. పెద్ద మ్యాచ్‌లలో ఒత్తిడిని అధిగమించి ఆడే సత్తా అభిషేక్‌కు ఉందని.. అటువంటి ఆటగాళ్లు ఒక్కసారి క్లిక్ అయితే మ్యాచ్ స్వరూపమే మారిపోతుందని సంజు అభిప్రాయపడ్డాడు. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకొచ్చిన టీమిండియా.. తుది మెట్టు వద్ద రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదని జట్టు సభ్యుల మాటలను బట్టి అర్థమవుతోంది. మొత్తానికి మార్చి 8న జరగబోయే ఫైనల్ పోరు అభిషేక్ శర్మ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. తనపై వస్తున్న విమర్శలకు మైదానంలో బ్యాట్‌తోనే సమాధానం చెప్పాల్సిన బాధ్యత అతనిపై ఉంది. గంభీర్, జట్టు యాజమాన్యం తనపై ఉంచిన నమ్మకాన్ని అభిషేక్ నిలబెట్టుకుంటే.. టీమిండియా మరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడటం ఖాయం. ఒకవేళ మరోసారి నిరాశపరిస్తే మాత్రం, అతని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది.




ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఉస్తాద్ భగత్‌సింగ్..

## నెట్‌ఫ్లిక్స్‌తో కుదరిన డీల్




ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న హరీశ్ శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే ఓటీటీ డీల్ కుదిరినట్లు ఆయన తాజాగా తెలిపారు. తన వ్యక్తిగత పరిశీలన కోసం కీలక సన్నివేశాలను ఎడిట్ చేసి ఒక చిన్న వీడియో సిద్ధం చేసుకున్నానని.. ఆ విజువల్స్ చూసిన నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు సినిమాపై సంతృప్తి వ్యక్తం చేశారని హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ క్లిప్స్‌లోని కంటెంట్, మేకింగ్ స్టైల్ నచ్చడంతో 20 నిమిషాల్లోనే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన వివరించారు. రూ.80కోట్ల కు ఈ సినిమా ఓటీటీ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ – హరీశ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఓవర్సీస్‌లో దీని బుకింగ్స్ కూడా ప్రారంభమైన విషయం తెలిసిందే.

# చిరుకు ఎన్టీఆర్ అవార్డు రావడం అభినందనీయం

**అవార్డు విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ -నాగచైతన్యకు అవార్డుపై నాగార్జున ఆనందం**

హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): అగ్ర కథానాయకుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారం వరించింది. దీంతో ఆయనకు అభినందనలు చెబుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్ట్ పెట్టారు. ఈ వార్త తనకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గద్దర్ అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ పవన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇక ఈ అవార్డు విజేతలకు అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తన కుమారుడు నాగచైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. చైతూ ఉత్తమ నటుడిగా ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'తండేల్' సినిమాలో అద్భుతంగా నటించాడని, ఈ అవార్డుకు అతడు అర్హుడని కొనియాడారు. 'దుల్ల కొడతా నాన్న' అంటూ తండేల్ డైలాగుకు హార్ట్ ఎమోజీ జోడించి అభినందించారు. తెలంగాణ ప్రభుత్వానికి నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఏయన్నార్ పేరుతో అవార్డును



ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏయన్నార్ అవార్డు జయసుధకు రావడం ఆనందంగా ఉందన్నారు.తాజాగా ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ఈటీవీ విన్ సత్తా చాటింది. నాణ్యమైన కంటెంట్‌తో కుటుంబ ప్రేక్షకులను అలరించేందుకు ఎప్పుడూ ముందుండే ఈటీవీ విన్ ఏకంగా 6 అవార్డులను సొంతం చేసుకుంది. ఈ సంస్థ నిర్మించిన రాజు వెడ్స్ రాంబాయి 4 అవార్డులకు ఎంపిక కాగా.. ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ (డెబ్యూ)గా లిటిల్ హార్ట్స్, ఉత్తమ బాలల చిత్రంగా అనగనగా నిలిచాయి.

# దీపికకు మద్దతు ప్రకటించిన అనన్య పాండే

ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన వర్కింగ్ అవర్స్ అంశంపై తాజాగా నటి అనన్య పాండేమాట్లాడారు. కరీనా కపూర్, కల్యాణి ప్రియదర్శన్‌లతో కలిసి ఆమె 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో వర్కింగ్ అవర్స్ గురించి ప్రస్తావించారు. 'దీపికా పదుకొణె అంకితభావం ఉన్న నటి. నేను ఆమెతో కలిసి పని చేశాను. అప్పుడు దీపిక ఎలాంటి డిమాండ్లు చేయలేదు. వర్క్‌షాప్‌లకు కూడా వచ్చేవారు. షూటింగ్ విషయంలో ఎప్పుడూ ఫిర్యాదులు చేయలేదు. ఇప్పుడు ఆమె ఒక బిడ్డకు తల్లి. ఆ పాపకు కనీసం రెండేళ్లు అయినా పూర్తిగా దీపిక అవసరం ఉంటుంది. అందుకే ఇప్పుడు ఇలాంటి డిమాండ్ చేశారు. ఇందులో తప్పేం లేదు. ఆమె డిమాండ్‌కు పూర్తి మద్దతు ఇస్తాను' అని అనన్య అన్నారు. కరీనా తల్లి అయిన తర్వాత ఇండస్ట్రీలో పాత ఆలోచనా ధోరణిని మార్చేశారని అనన్య అభిప్రాయపడ్డారు. ఆమె తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఇప్పుడు వస్తోన్న హీరోయిన్లకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. పరిశ్రమలో హీరోయిన్స్ తమ వ్యక్తిగత జీవితానికి, వృత్తికి మధ్య సమతుల్యత పాటించేలా నిర్మాతలతో చర్చలు జరపడంలో తప్పులేదని అనన్య పేర్కొన్నారు. పని వేళల విషయంలో ఎటువంటి కఠినమైన నిబంధనలు ఉండకూడదన్నారు. దీపికా లాంటి స్టార్ హీరోయిన్ ఇలాంటి మార్పును డిమాండ్ చేయడం వల్ల భవిష్యత్తులో అందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు.


-------



# దురంధర్-2 ట్రైలర్ విడుదల

**19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు నిర్ణయం**

**టిక్కెట్ ధరలు పెంచకుండానే బుకింగ్స్**




ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్' గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు ఈసారి పాకిస్థాన్ భవిష్యత్‌ను నిర్ణయించేది భారత్' అంటున్నారు రణ్‌వీర్ సింగ్. ఆయన కథానాయకుడిగా ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్2: ది రివెంజ్'. సారా అర్జున్ కథానాయిక. మాధవన్, సంజయ్‌దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. 'ధురంధర్: పార్ట్1'తో పోలిస్తే రెండో భాగంలో యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డ్రామాకు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది.

మరోవైపు 'ధురంధర్'కు వచ్చిన క్రేజ్‌ను ఒడిసిపట్టుకునేందుకు చిత్ర బృందం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. అంటే మార్చి 18వ తేదీ సాయంత్రం ఫస్ట్ షో నుంచే 'ధురంధర్2: ది రివెంజ్' మూవీని ప్రదర్శించబోతోంది. ఇప్పటికే బుక్‌మై షో, డిస్ట్రిక్ట్ యాప్‌ల ద్వారా టికెట్ బుకింగ్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. హిందీతో పాటు, ఇతర దక్షిణాది భాషల్లో ఈ సినిమాను తీసుకొస్తున్నా.. పెయిడ్ ప్రీమియర్స్ వరకు హిందీలోనే బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. హైదరాబాద్‌లోని వివిధ మల్టీప్లెక్స్‌లలో ఇప్పటికే టికెట్స్ అందుబాటులోకి వచ్చాయి. సాధారణంగా పెయిడ్ ప్రీమియర్స్‌కు టికెట్ ధర స్పెషల్‌గా ఉంటుంది. కానీ, 'ధురంధర్2' టికెట్ ధరల్లో ఎలాంటి పెంపు లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం బుకింగ్స్ మొదలైన నేపథ్యంలో సినిమా రన్‌టైమ్‌పైనా స్పష్టత వచ్చింది. ఇప్పటి వరకూ సోషల్‌మీడియా వేదికగా జరిగిన చర్చలకు ఫుల్‌స్టాప్ పెడుతూ 'ధురంధర్ 2: ది రివెంజ్' నిడివి 3 గంటల 55 నిమిషాలతో రానున్నట్లు బుక్‌మై షోలో చూపిస్తోంది. మొదటి భాగం 3 గంటలా 34 నిమిషాలతో పోలిస్తే చాలా ఎక్కువే. ఇంటర్వెల్‌తో కలిపి దాదాపు నాలుగు గంటలపైనే ప్రేక్షకుడు థియేటర్‌లో ఉండాలి. గతేడాది కేవలం హిందీలోనే విడుదలైన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా హిందీతో పాటు, తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక 'ధురంధర్2'లో అనేక ప్రశ్నలకు సమాధానం లభించనుంది.

# మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్న 'శ్రీనివాస మంగాపురం'

కీలక పాత్రలో సీనియర్ నటుడు మోహన్ బాబు అజయ్ భూపతి దర్శకత్వంలో భారీ అంచనాలు సూపర్ స్టార్ మహేశ్ బాబు అన్న కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకు హీరోగా పరిచయమవుతున్న చిత్రం... 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి రా అండ్ రస్టిక్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. తాజాగా తిరుపతిలో చేపట్టిన కీలకమైన మూడో షెడ్యూల్‌ను చిత్రయూనిట్ విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో హీరో జయకృష్ణ, హీరోయిన్ రాషా తడాని, ఇతర ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించినట్లు సమాచారం. ఈ



షెడ్యూల్ ముగియడంతో సినిమా షూటింగ్ దాదాపు 60 శాతం పూర్తయింది. భారీ నిర్మాణ విలువలతో, ఎక్కడా రాజీపడకుండా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి. సూపర్ స్టార్ కృష్ణ, మహేశ్ బాబు నటవారసత్వాన్ని కొనసాగిస్తూ జయకృష్ణ ఎంట్రీ ఇస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే, ప్రముఖ బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ సినిమాతోనే టాలీవుడ్‌కు పరిచయమవుతుండటం మరో విశేషం. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు 'వెంకటప్పయ నాయుడు' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో, చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, జయకృష్ణ గుమ్మడి సినిమాటోగ్రఫీ, సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అజయ్ భూపతి మార్క్ టేకింగ్, కొత్త జంట పరిచయంతో ఈ సినిమాపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



# 'భూమా దేవి' నా హృదయానికి దగ్గరైన పాత్ర: రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లో మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎంతో ఉత్సాహంగా ఉన్న రష్మిక.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 'గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు-2025'లో ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. శనివారం వెలువడిన ఈ ఫలితాల్లో 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంలోని ఆమె అద్భుత నటనకు గాను ఈ అవార్డు దక్కింది.ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. "గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో ఉత్తమ నటిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. నిజంగా కృతజ్ఞురాలిని. ఈ సినిమాలో నేను పోషించిన 'భూమా దేవి' పాత్ర నా మనసుకు ఎంతో దగ్గరైంది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన దర్శకుడు రాహుల్ రవీంద్రన్, గీతా ఆర్ట్స్ సంస్థ, నిర్మాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ గౌరవం దక్కడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు రష్మిక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది తనకు ఎంతో విలువైనదని ఆమె వ్యాఖ్యానించారు.మరోవైపు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్ డీసీ) చైర్మన్ దిల్ రాజు విలేకరుల సమావేశంలో ఈ అవార్డుల విజేతలను ప్రకటించారు. 'తండేల్' చిత్రంలో అద్భుత నటనకు గాను అక్కినేని నాగచైతన్య 'ఉత్తమ నటుడు' అవార్డును గెలుచుకున్నారు. ఇదే చిత్రం 'ఉత్తమ జాతీయ సమైక్యత' చిత్రంగా కూడా నిలిచింది. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు 'ఉత్తమ వినోదాత్మక చిత్రం' అవార్డు లభించింది. 'ది గర్ల్‌ఫ్రెండ్' విషయానికి వస్తే.. కాలేజీలో ప్రేమలో పడిన ఒక అమ్మాయిని, ఆమె ప్రియుడు ఎలా తన అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాడనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది.

# ఆస్కార్ వేదికపై మరోసారి ప్రియాంక .. ప్రజెంటర్‌గా అరుదైన గౌరవం



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ప్రపంచ సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ (ఆస్కార్) అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె ప్రజెంటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని ప్రియాంక స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు.

ఈ నెల 16న జరగనున్న 98వ అకాడమి పురస్కారాల వేడుకలో హాలీవుడ్ ప్రముఖులు రాబర్ట్ డౌనీ జూనియర్, విల్ ఆర్నెట్ వంటి వారితో కలిసి ప్రియాంక వేదికను పంచుకోనున్నారు. ఆమె ఆస్కార్ ప్రజెంటర్‌గా వ్యవహరించడం ఇది రెండోసారి. గతంలో 2016లోనూ ఆమె ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఇటీవల 95వ ఆస్కార్ వేడుకల్లో 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటను దీపికా పదుకొణె ప్రపంచ వేదికపై పరిచయం చేయగా, ఇప్పుడు మరోసారి ఓ భారతీయ నటి అకాడమీ వేదికపై మెరవనుండటం విశేషం.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613